## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608



# ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 60 | పేజీలు: 6 | వెల: రూ.3/- | గురువారం 12 జూన్ 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


## తెలంగాణకు ప్రథమ శత్రువు

# కేసీఆర్ కుటుంబమే



కాళేశ్వరంపై అసలు విషయాలు బయట పెడతా

తాను ఉన్నంతవరకు కాంగ్రెస్‌లోకి కెసిఆర్‌ను రానివ్వను

తెలంగాణ అభివృద్ధికి కిషన్ రెడ్డి ప్రధాన అడ్డంకి

హైదరాబాద్‌కు వచ్చాక మంత్రులకు శాఖల కేటాయింపు

మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

**న్యూఢిల్లీ,జూన్11(ప్రభాత ఉదయం):**

తాను ఉన్నంత వరకు కాంగ్రెస్‌లోకి మాజీ సీఎం కేసీఆర్ కుటుంబానికి ఎంట్రీ లేదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రానికి ఆ కుటుంబమే ప్రధాన శత్రువని మండిపడ్డారు. ఢిల్లీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణ, శాఖల కేటాయింపుపై ఢిల్లీలో ఎలాంటి చర్చ జరగలేదని సీఎం చెప్పారు. హైదరాబాద్ వచ్చాక అందరితో సంప్రదించి శాఖలు నిర్ణయిస్తామని తెలిపారు. కర్ణాటక కులగణనపై మాత్రమే అధిష్ఠానం వద్ద చర్చలు జరిగాయన్నారు. కాళేశ్వరంపై రెండు రోజుల్లో మీడియా సమావేశం నిర్వహిస్తానని రేవంత్‌రెడ్డి వెల్లడించారు. కాళేశ్వరం డాక్యుమెంట్లు అన్నింటినీ బయటపెడతానన్నారు. తెలంగాణకు సంబంధించి కేంద్రంలో అన్నింటికీ అడ్డుపడుతోంది కిషన్‌రెడ్డేనని ఆరోపించారు. రాష్ట్రంలోని ఏ ఒక్క ప్రాజెక్టుకూ ఆయన నిధులు సాధించలేదని విమర్శించారు. కొత్త మంత్రులపై శాఖల కేటాయింపుపై సీఎం స్పష్టత ఇచ్చారు. తన దగ్గర ఉన్న శాఖలను కొత్త మంత్రులకు ఇస్తానని చెప్పారు. బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో కొన్ని నెలల వరకు మంత్రి పదవులు ఇవ్వలేదని, ఇచ్చినప్పటికీ శాఖలను కేటాయించలేదన్నారు. తాను మాత్రం రెండు మూడు రోజులకే శాఖలను కేటాయించినట్లు చెప్పారు. అలాగే కేసీఆర్ కుటుంబంపై సీఎం పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు కేసీఆర్ కుటుంబ సభ్యులే శత్రువులని, తాను ఉన్నంత వరకు కేసీఆర్ ఫ్యామిలీకి కాంగ్రెస్‌లోకి ఎంట్రీ లేదని స్పష్టం చేశారు. కులగణన సమయంలో కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్, కిషన్ రెడ్డి అందరి నివాసాలకు ప్రత్యేకంగా వెళ్లి వివరాలు స్వీకరించాలని హైదరాబాద్ కలెక్టర్‌కు ప్రత్యేకంగా సూచించినట్లు- తెలిపారు. కేసీఆర్, కేటీఆర్, కిషన్ రెడ్డి, హరీష్ రావు సర్వేలో వివరాలు పంచుకోలేదన్నారు. కాళేశ్వరంలో ఏం జరిగింది, కాళేశ్వరంపై తనకు ఉన్న

..మిగతా 2లో




## కేబినేట్ నిర్ణయం మేరకే

# కాళేశ్వరం

వ్యాప్కోస్ సిఫారసుల ప్రకారమే నిర్మాణం

త్వరగా నిర్మించేందుకు కమిషన్ ఏర్పాటు

వ్యాప్కోస్ సూచన మేరకు స్థల మార్పు

ప్రాజెక్టుపై అన్ని అంశాలతో కూడిన బుక్ అందచేత

50 నిముషాల పాటు కెసిఆర్‌ను విచారించిన కమిషన్

ఓపెన్ కోర్టు కాకుండా ఇండోర్‌లో విచారణ

కమిషన్ ముందు సుదీర్ఘంగా వివరణ ఇచ్చిన కెసిఆర్

**హైదరాబాద్, జూన్11**

**(ప్రభాత ఉదయం)**

క్యాబినెట్, ప్రభుత్వ ఆమోదం తోనే కాళేశ్వరం ఆనకట్టల నిర్మాణం జరిగిందని మాజీ కేసీఆర్ జస్టిస్ ఘోష్ కమిషన్ ముందు స్పష్టం చేశారు. వ్యాప్కోస్ సిఫారసుల ప్రకారమే స్థల మార్పు చేసి, నిర్మాణం జరిగిందని.. అందుకు అన్ని అనుమతులు

..మిగతా 2లో

## యూపిఐ లావాదేవీలపై

# సర్‌ఛార్జీ విధించం

ఛార్జీలు విధిస్తున్నారంటూ మీడియా కథనాలు

తోసిపుచ్చిన కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ




**న్యూఢిల్లీ,జూన్11(ప్రభాత ఉదయం):**

యూపీఐ లావాదేవీల పై ఎటువంటి ఛార్జీలు విధించబోమని కేంద్రం తెలిపింది. ఈ లావాదేవీలపైనా మర్చంట్ ఛార్జీలను

..మిగతా 2లో

## రఘువంశీ హత్యను

# అంగీకరించిన సోనమ్

మా సోదరిని ఉరి తీయండన్న సోదరుడు

రఘువంశీ కుటుంబాన్ని క్షమాపణలు కోరిన గోవింద్



**ఇండోర్,జూన్11(ప్రభాత ఉదయం):**

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన మేఘాలయ హనీమూన్ హత్య కేసు దాదాపు ఓ కొలిక్కి వచ్చింది. తన భర్త రాజా రఘువంశీని తానే హత్య చేయించానని సోనమ్

..మిగతా 2లో



## సర్కార్ బడుల్లోనూ

# కెజీ చదువులు

ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**హైదరాబాద్,జూన్11(ప్రభాత ఉదయం):**

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లోనూ ప్రైవేట్ తరహాలో ఎల్‌కేజి చదువులు అందుబాటులోకి రానున్నాయి. వాటికి దీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే క్రమంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రీ ప్రైమరీ తరగతుల నిర్వహణకు తెలంగాణ

..మిగతా 2లో



## ప్రాజెక్టుల పేరుతో

# పింక్ వ్యవస్థ బలోపేతం

కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పెద్ద స్కామ్‌లు

కమిషన్ నివేదిక ఆధారంగా బాధ్యులపై చర్యలు

ఎంతటి వారున్నా వదిలేది లేదన్న మంత్రి పొంగులేటి

**ములుగు, జూన్11(ప్రభాత ఉదయం):**

గత భారాస ప్రభుత్వం చేపట్టిన కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పథకాలు పెద్ద స్కామ్ అని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు.ప్రాజెక్టుల పేరుతో పింక్ వ్యవస్థను బలోపేతం చేసుకున్నారని ధ్వజమెత్తారు. జాతిపితగా ప్రకటించుకునే వ్యక్తి దర్యాప్తు సంస్థ ముందు విచారణకు వచ్చారని, ఎంతటి వారైనా తప్పు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ములుగులో ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ... గత ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కేంద్ర కమిషన్ రిపోర్ట్ వచ్చాక చట్టపరమైన చర్యలు తప్పవని, ఎంత పెద్దవాళ్లు ఉన్నా వదలబోమని

..మిగతా 2లో

# కరువును తరిమిన నేత



కాళేశ్వరంతో తెలంగాణ దాహాన్ని తీర్చిన దార్శినికుడు

ఇరిగేషన్‌పై కెసిఆర్‌కున్న అవగాహన మరెవ్వరికీ లేదు

తెలంగాణ సాధించిన నేతగా..సస్యశ్యామలం చేసిన నేతగా గుర్తింపు

చరిత్రలో కెసిఆర్ పేరు సువర్ణాక్షరాలతో లిఖించబడింది

కెసిఆర్‌ను దార్శనికతను అర్థం చేసుకోవడం కాంగ్రెస్‌కు అసాధ్యం

విచారణల పేరుతో రేవంత్ రెడ్డి కెసిఆర్ వెంట్రుక కూడా పీకలేడు

మీడియాతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

**హైదరాబాద్,జూన్11**

**(ప్రభాత ఉదయం):**

కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రాష్ట్రం కరువుకు, దాహానికి శాశ్వత పరిష్కారం చూపించారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు. కేసీఆర్ బలం, జీవన దృక్కోణాన్ని అర్థం చేసుకోవడానికి జోకర్ కాంగ్రెస్ నాయకులకు జీవితకాలం కూడా చాలదు. అల్ప మనస్తత్వం ఉన్న కాంగ్రెస్ నాయకులు వందజన్మలు ఎత్తినా కూడా కేసీఆర్ సాధించిన విజయాల్లో పదవంతైనా సాధించలేరు అని కేటీఆర్ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి కేసీఆర్ వెంట్రుకను కూడా పీకలేడని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. కెసిఆర్ కాళేశ్వరం విచారణకు హాజర యిన

..మిగతా 2లో



## కాళేశ్వరం నిర్మాణమే

# బ్లండర్

దాంతో వరి దిగుబడులు పెరగడం అబద్ధం

కాళేశ్వరం గొప్పలు చెప్పిన కెసిఆర్ అందుకు బాధ్యులు

చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి విమర్శలు

2

# మంగ్లీ బర్త్‌డే పార్టీలో విదేశీ మద్యం, గంజాయి

రిసార్టులో పార్టీపై ఎస్‌వోటి పోలీసుల దాడి

గాయని మంగ్లీపై కేసు నమోదు



**రంగారెడ్డి,జూన్11(ప్రభాత ఉదయం):**

సింగర్ మంగ్లీ బర్త్‌డే పార్టీలో విదేశీ మద్యం, గంజాయి లభ్యమయ్యాయి. పుట్టినరోజు సందర్భంగా

..మిగతా 2లో

### కాళేశ్వరం నిర్మాణమే
# బ్లండర్

హైదరాబాద్,జూన్11(ప్రభాత ఉదయం): కాళేశ్వరం పేరుతో కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని బీజేపీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. కాళేశ్వరం మంచి అయినా, చెడు అయిన బాధ్యుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. ఒకప్పుడు మాజీ సీఎం కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టుపై గొప్పలు చెప్పుకుని.. ఇప్పుడు తప్పించుకుంటున్నారని విశ్వేశ్వర్ రెడ్డి విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణలో వరి దాన్యం దిగుబడి పెరగలేదని, ప్రపంచంలో అతి పెద్ద ఇంజనీరింగ్ బ్లండర్ కాళేశ్వరం అని, కాళేశ్వరంలో అవినీతి జరిగినా ప్రాజెక్ట్ కూడా మిగలలేదని ఎద్దేవా చేశారు. తాను బీఆర్ఎస్ పార్టీని వీడేందుకు కాళేశ్వరం కూడా ఓ కారణం అని కొండ విశ్వేశ్వర్ రెడ్డి చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణలో వరి దాన్యం దిగుబడి పెరగలేదు. కాళేశ్వరం పేరుతో కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ డిజైన్ అన్ని విధాలుగా తప్పు. మేడిగడ్డను బ్యారేజ్‌గా కాకుండా.. డ్యాంగా వాడుకోవడం వల్లనే దెబ్బతింది. అప్పుడు కాళేశ్వరంపై గొప్పలు చెప్పుకుని.. ఇప్పుడు కేసీఆర్ తప్పించుకుంటున్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ స్వయం ప్రత్యక్షం అయిందా?. గవర్నర్ కేసీఆర్ గారిని కాళేశ్వర్ రావు అని పిలిచారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రతి రైతు ప్రతి ఏడాది 91 వేలు రూపాయలు లబ్ధి పొందుతున్నారు. బీజేపీ ఎంపీలు వేస్ట్ అని ఆరోపిస్తున్నారు. తెలంగాణను ఆదుకుంటుంది కేంద్రం. నవోదయ స్కూల్స్, టూరిజం నిధులు, పీఎం శ్రీ, పీఎం కుసుమ్ పథకం కింద మిగతా రాష్ట్రాలతో పోల్చుకుంటే.. తెలంగాణకు ఎక్కువ నిధులు వచ్చాయని బీజేపీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి చెప్పారు.

## మంగ్లీ బర్త్‌డే పార్టీలో విదేశీ మద్యం, గంజాయి

మొదటి పేజీ తరువాయి...

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఈర్లపల్లి శివారులోని రిసార్టులో స్నేహితులకు మంగళవారం రాత్రి ఆమె పార్టీ ఇచ్చారు. ఈ వేడుకలకు సుమారు 50 మంది వరకు మంగ్లీ కుటుంబ సభ్యులు, స్నేహితులు హాజరయ్యారు. వీరిలో సినీ పరిశ్రమకు చెందిన వారు కూడా ఉన్నట్లు సమాచారం. ఈక్రమంలో రాత్రి 2 గంటల సమయంలో ఎస్వోటీ పోలీసులు రిసార్టుపై దాడులు చేశారు. పార్టీకి వచ్చిన వారిలో 48 మందికి గంజాయి పరీక్షలు నిర్వహించగా 9 మందికి పాజిటివ్ వచ్చినట్లు అధికారులు తెలిపారు. దీంతో వారిపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఈ క్రమంలో సింగర్ మంగ్లీపై కేసు నమోదు అయింది. అనుమతి లేకుండా బర్త్‌డే పార్టీ నిర్వహించిన కారణంతో పోలీసులు ఆమెపై కేసు నమోదు చేశారు.

# కేబినేట్ నిర్ణయం మేరకే కాళేశ్వరం

మొదటి పేజీ తరువాయి...

తీసుకున్నట్లు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అన్ని అంశాలతో ఉన్న పుస్తకాన్ని కమిషన్‌కు అందజేశారు. బీఆర్కే భవన్‌లో కాళేశ్వరం కమిషన్ ఎదుట మాజీ సీఎం, భారాస అధినేత కేసీఆర్ విచారణ ముగిసింది. ఆయన్ను పీసీ ఘోష్ కమిషన్ సుమారు 50 నిమిషాల పాటు విచారించింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి పలు ప్రశ్నలు సంధించింది. 115వ సాక్షిగా ఆయన్ను విచారించింది. విచారణ ముగిసిన అనంతరం కేసీఆర్ అభిమానులు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ బీఆర్కే భవన్ నుంచి కారులో బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట హరీశ్‌రావు ఉన్నారు.విచారణ సందర్భంగా కేసీఆర్‌ను కాళేశ్వరం కమిషన్ 18 ప్రశ్నలు అడిగింది. ఆనకట్టల నిర్మాణానికి ఎవరు నిర్ణయం తీసుకున్నారని ప్రశ్నించింది. ఈక్రమంలో కాళేశ్వరం రీఇంజినీరింగ్ గురించి కేసీఆర్ వివరించారు. ఆనకట్టల నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం ఉందా అని కమిషన్ ప్రశ్నించింది. కాళేశ్వరం కార్పొరేషన్ గురించి కమిషన్ ఆరా తీసింది. కొత్త రాష్ట్రంలో నిధులను దృష్టిలో ఉంచుకొని కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లు- కేసీఆర్ తెలిపారు. ప్రాజెక్టు వేగంగా పూర్తి చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు- వివరించారు. బ్యారేజీల్లో నీటి నిల్వ గురించి కేసీఆర్‌ను కమిషన్ అడిగింది. ఎంత నీరు నిల్వ చేయాలన్నది ఇంజినీర్లు చూసుకుంటారని కేసీఆర్ చెప్పారు. బ్యారేజీల నిర్మాణ స్థలం ఎంపిక, మార్పు సాంకేతికపరమైన అంశమన్నారు. నీటి లభ్యత దృష్టిలో ఉంచుకొని కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టినట్లు తెలిపారు. జీవో నంబర్ 45ను, ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ బుక్‌ను కమిషన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కమిషన్‌కు కేసీఆర్ పలు డాక్యుమెంట్లను అందించారు. మొదట దైవసాక్షిగా వాస్తవాలు చెబుతానని కేసీఆర్ చేత ప్రమాణం చేయించిన కమిషన్ ఛైర్మన్ పీసీ ఘోష్. మొత్తం 18 ప్రశ్నలను ఘోష్ అడిగారు. రీ ఇంజనీరింగ్, కార్పొరేషన్ ఏర్పాటు-, కేబినెట్ ఆమోదంపై



కమిషన్ ప్రశ్నలు వేసింది. రీ ఇంజనీరింగ్ చేయడానికి ప్రధాన కారణాలను కేసీఆర్ సుదీర్ఘంగా వివరించారు. ప్రతిదీ కేబినెట్ ఆమోదంతో జరిగిందని కేసీఆర్ వివరణ ఇచ్చారు. కేబినెట్ ఆమోదంతోనే ప్రభుత్వం అన్ని నిర్ణయాలు తీసుకుందన్నారు. స్థల మార్పు నీటి లభ్యత, కాళేశ్వరం నిర్మాణంపై వ్యాప్కోస్ నివేదిక ఇచ్చిందని కమిషన్‌కు చెప్పారు. లైఫ్ లైన్ కాళేశ్వరం పుస్తకాన్ని కమిషన్‌కు అందజేశారు. అందులో కాళేశ్వరం ఉద్దేశ్యాలను వివరించారు. నిధుల సమీకరణ కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేశామని.. బ్యారేజీల్లో నీటి నిలువ అనేది ఇంజనీర్లు తీసుకునే నిర్ణయం తనకు సంబంధం లేదని కేసీఆర్ వెల్లడించారు. బ్యారేజీల్లో నీటి నిల్వ కోసం మీరేమైనా ఆదేశాలు ఇచ్చారా అని కమిషన్ ప్రశ్నించగా... తాను అలాంటి ఆదేశాలు ఇవ్వలేదని.. బ్యారేజీలు నీటిని ఎత్తిపోయడానికి నిర్మించినవి అని కేసీఆర్ సమాధానమిచ్చారు. ప్రాజెక్ట్ లొకేషన్ మార్పు నిర్ణయం ఎవరిది అంటూ కమిషన్ మరో ప్రశ్న సంధించింది. లొకేషన్ ఎందుకు మార్చాల్సి వచ్చిందో కేసీఆర్ సుదీర్ఘంగా వివరించారు. సీడబ్ల్యూసీ తుమ్మిడి హట్టి వద్ద నీటి లభ్యత లేదని చెప్పిందని.. వ్యాప్కోస్ సర్వే చేసి నివేదిక ఇచ్చిందన్నారు. టెక్నికల్ టీమ్ మూడు బ్యారేజీలు నిర్మించాలని చెప్పిందన్నారు. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణానికి మహారాష్ట్ర అంగీకరించలేదని చెప్పారు. టెక్నికల్ టీమ్ ఇచ్చిన నివేదిక మేరకు లొకేషన్ మార్పు జరిగిందన్నారు. నిర్ణయాలన్నీ కేబినెట్ ఆమోదంతోనే జరిగాయని కేసీఆర్ చెప్పారు. విచారణ ముగిసిన తర్వాత బీఆర్కే భవన్ ముందు కార్యకర్తలకు కెసిఆర్ అభివాదం చేశారు. అనంతరం అక్కడ నుంచి కేసీఆర్ వెళ్లిపోయారు. కాగా.. కాళేశ్వరం విచారణలో భాగంగా బుధవారం సిద్ధిపేటలోని ఫాంహౌస్ నుంచి హైదరాబాద్‌లోని బీఆర్కే భవన్‌కు కేసీఆర్ చేరుకున్నారు. విచారణ నిమిత్తం లోపలికి వెళ్లిన కేసీఆర్ తనకు జలుబు ఉందని కమిషన్‌కు చెప్పారు. ఈ క్రమంలో విచారణ విషయంలో కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. కేసీఆర్ ఓపెన్ కోర్టు విచారణను రద్దు చేసింది. కేసీఆర్ అనారోగ్యం కారణంగా బహిరంగ విచారణను రద్దు చేసిన కమిషన్.. ఇండోర్‌లో ముఖాముఖిగా మాజీ సీఎంను విచారించారు. ఇప్పటి వరకు కాళేశ్వరం కమిషన్ 114 మందిని విచారించింది. 115వ సాక్షిగా ఆయన్ను విచారించింది. విచారణ ముగిసిన అనంతరం కేసీఆర్ అభిమానులు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ బీఆర్కే భవన్ నుంచి కారులో బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట హరీశ్‌రావు ఉన్నారు.

### తెలంగాణకు ప్రథమ శత్రువు
## కేసీఆర్ కుటుంబమే

మొదటి పేజీ తరువాయి...

అభిప్రాయాలను రెండు మూడు రోజుల్లో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి వివరిస్తానని ముఖ్యమంత్రి తెలిపారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై కూడా ముఖ్యమంత్రి విరుచుకుపడ్డారు. రాష్ట్రానికి అడ్డుపడుతుంది కిషన్ రెడ్డే అంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు ఒక ప్రాజెక్టు కూడా తీసుకురాలేదని విమర్శించారు. తెలంగాణ అభివృద్ధికి కిషన్ రెడ్డి ముందుకు వస్తే వారితో కలిసి వెళ్లేందుకు తాను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రాజెక్టులపై కిషన్ రెడ్డితో సమీక్ష చేసేందుకు రెడీగా ఉన్నట్లు తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ఏ రోజైనా తెలంగాణ ప్రాజెక్టులపై కిషన్ రెడ్డి నివేదిక ఇచ్చారా కనీసం తెలంగాణకు ప్రాజెక్టు ఇవ్వాలని డిమాండ్ చేశారా అని ప్రశ్నించారు. కేంద్ర కేబినెట్‌లో తెలంగాణ అంశాలను ఎప్పుడైనా కేంద్రమంత్రి ప్రస్తావించారా అంటూ నిలదీశారు. నిర్మల సీతారామన్ చెన్నైకు మెట్రో తీసుకువెళ్లారని.. ప్రహ్లాద్ కర్ణాటకకు మెట్రో తీసుకెళ్లారని.. తెలంగాణ నుంచి కేంద్రమంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి ఏమీ తీసుకురాలేదని మండిపడ్డారు. తెలంగాణలో ప్రతీ అభివృద్ధి కార్యక్రమానికి కిషన్ రెడ్డి అడ్డుగా ఉన్నారన్నారు. తెలంగాణ మంత్రివర్గం విస్తరణలో సామాజిక న్యాయం పాటించామని.. 55 శాతం మేరకు ఇప్పటికే పదవులు కేయించామన్నారు. నక్సలిజానికి అంతం ఉండదని.. సామాజిక అసమానతలు ఉన్నంత వరకు నక్సలిజం ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

### సర్కార్ బడుల్లోనూ
## కెజీ చదువులు

మొదటి పేజీ తరువాయి...

ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం సర్కారు బడుల్లో ఒకటో తరగతి నుంచి చదువుకునే అవకాశం ఉండగా... ప్రైవేట్ పాఠశాలల్లో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు నడుస్తున్నాయి. పిల్లలకు మూడేళ్లు నిండగానే తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పించేందుకు ఆసక్తి చూపుతున్నారు. దానివల్ల ప్రభుత్వ పాఠశాలల్లో ఏటేటా విద్యార్థుల సంఖ్య తగ్గుతోందని భావిస్తున్న ప్రభుత్వం.. శిశు విద్యను ప్రారంభించాలని నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా 210 పాఠశాలల్లో ప్రీప్రైమరీ తరగతులు నిర్వహించాలని ఆదేశాలిచ్చింది. 2025-26 విద్యా సంవత్సరానికి నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతుల్లో విద్యార్థులను చేర్చుకోవాలని డీఈవోలకు సూచించింది. దీంతో ఎంపికచేసిన పలు పాఠశాలల్లో ఈ తరగతులు వెంటనే అమల్లోకి రానున్నాయి. దీంతో తల్లిదండ్రులకు కూడా భరోసా ఏర్పడనుంది.

### ప్రాజెక్టుల పేరుతో
## పింక్ వ్యవస్థ బలోపేతం

మొదటి పేజీ తరువాయి...

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. కాళేశ్వరం విచారణలో ఎలాంటి రాజకీయ కక్ష వేధింపులు ఉండవని స్పష్టం చేశారు. కమిషన్ ఇచ్చే రిపోర్ట్ ఆధారంగానే.. అందులో ఎవరి పాత్ర ఉంటే వారిపైనే చర్యలు ఉంటాయన్నారు. జాతిపితగా ప్రకటించుకునే వ్యక్తి దర్యాప్తు సంస్థ ముందు విచారణకు వచ్చారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పథకాలు పెద్ద స్కామ్ అని పొంగులేటి మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో మూడు అంశాల్లో దోచుకోవడం పెట్టుకున్నారు. కాళేశ్వరాన్ని ఎనిమిదవ వింతగా చూపించారు. గొప్ప ప్రాజెక్టుగా చెప్పిన కాళేశ్వరం వాళ్లున్న (బీఆర్ఎస్) సమయంలోనే కూలిపోయింది. సీఎం రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ ఉత్తమ్ కుమార్ రెడ్డిలు కాళేశ్వరంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి కాపాడే ప్రయత్నం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోవడానికి గల కారణాలను తెలుసుకునే ప్రయత్నం చేసారు. రాష్ట్ర సంస్థలతో విచారణ జరిపితే పొలిటికల్, తప్పుడు ప్రచారాలు జరుగుతాయని కేంద్ర సంస్థతో విచారణ చేపట్టారు. కాళేశ్వరం నిర్మాణంలో ఉన్న లోపాలు బయటపడ్డాయి. ప్రాజెక్టు పేరుతో పింక్ కలర్ కుట్రని ఛేదించేందుకు కమిషన్‌ని నియమించింది. కేంద్ర సంస్థ ఇచ్చిన రిపోర్టు ఆధారంగా జడ్జితో కమిషన్ వేసి పూర్తి వివరాలు తెలుసుకుంటూ ఉంటే.. దాన్ని తప్పు పట్టే ప్రయత్నం చేస్తున్నారు. తనకు తాను తెలంగాణ జాతిపితగా చెప్పుకునే పెద్ద మనిషి కూడా విచారణ హాజరు కావాల్సి వచ్చిందని మంత్రి పొంగులేటి విమర్శించారు. 'కమిషన్ రిపోర్టు ఆధారంగా వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయి. పేదోడు సొమ్ము తిన్న వాళ్లు ఎంత పెద్ద వాళ్లు ఉన్నా చట్టం తన పని తాను చేసుకుపోతుంది. కాళేశ్వరం విచారణలో ఎలాంటి రాజకీయ కక్ష వేధింపులు ఉండవు. కమిషన్ ఇచ్చే రిపోర్ట్ ఆధారంగానే ఇందులో ఎవరి పాత్ర ఉంటే వారిపైనే చర్యలు ఉంటాయి. మిషన్ భగీరథలో దోచుకున్నారు. రాష్ట్రంలో ఎక్కడికక్కడ భూములు అమ్ముకున్నారు. ఒక్కదాని తర్వాత మరొక దానిపై విచారణలు ఉంటాయి. ఇప్పుడు కాళేశ్వరంపై విచారణ కొనసాగుతుంది. వీటన్నింటితోటే ముడిపడిన అంశం ఫోన్ టాపింగ్. అందులో కూడా విచారణ జరుగుతుంది. అసలైన దోషులు ఎవరో త్వరలోనే తేలుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

# కరువును తరిమిన నేత

మొదటి పేజీ తరువాయి...

సందర్భంగా, బీఆర్‌కే భవన్ వద్ద కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ అంటే ఒక చరిత్ర.. ఇరిగేషన్ విషయంలో కేసీఆర్‌ను విచారణకు పిలిచారంటే.. హనుమంతుడి ముందు కుప్పిగంతులు లాంటిది. ఇరిగేషన్ మీద కేసీఆర్‌కు ఉన్న అవగాహన బహుశా ఈ దేశంలోని సమకాలీన రాజకీయ నాయకులలో ఎవరికి ఉండదు. చివరకు ధర్మం, న్యాయమే గెలుస్తది. తెలంగాణను సాధించిన నాయకుడిగా, సస్యశ్యామలం చేసిన నాయకుడిగా కేసీఆర్ పేరు చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడుతది అని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ జీవితం ఒక చరిత్రగా నిలిచిపోతుంది అని కొనియాడారు. గత ప్రభుత్వాలు 60 ఏళ్లలో చేయలేని అనేక కార్యక్రమాలను కేసీఆర్ విజయవంతంగా సాధించారు. ప్రజాస్వామ్య పోరాటంతో, తెలంగాణ ఆర్తితో తెలంగాణ కోసం, కేవలం తెలంగాణ కోసమే కేసీఆర్ పనిచేశారు. ఉద్యమం ద్వారా కోట్లాది మందికి స్వరాష్ట్ర ఆశయాన్ని అందించారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించి తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చారని కేటీఆర్ పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి కూలగొట్టడానికి వచ్చాడు తప్ప కట్టడానికి రాలేదు. విధ్వంసకర మైన ఆలోచనలతో పేదల ఇండ్లు కూలగొట్టడం, ప్రాజెక్టులను కూలగొట్టడం.. రాజకీయ వేధింపులు, కక్ష సాధింపులు తప్ప ఈ సన్నాసికి ఏం చేతకాదు అని అర్థమైతుందని ఘాటు విమర్శలు చేశారు. వంద జన్మలు ఎత్తినా రేవంత్ రెడ్డి అనే చిల్లరగాడికి కేసీఆర్ గొప్పతనం అర్థం కాదు. రేవంత్ రెడ్డి గురువు, ఆయన జేజమ్మతో గొడవ పడి ఇక్కడ నుండి తరిమిన వాడే కేసీఆర్. రేవంత్ రెడ్డి అనే చిల్లరగాడు ఏం చేసినా, ఆయన ప్రభుత్వం ఏం చేసినా కేసీఆర్ వెంట్రుక కూడా పీకలేదు. రేవంత్ రెడ్డిని వదిలిపెట్టం.. కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టేదాకా వెంటాడుతాం అని కేటీఆర్ తేల్చిచెప్పారు. ఈ చిల్లర రాజకీయాలను పట్టించుకోవద్దని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా. ఆరు గ్యారెంటీలు, 420 హామీలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉండాలి. రేవంత్ రెడ్డిని ప్రజాక్షేత్రంలో బట్టలిప్పి నిలబెట్టే రోజులు వస్తాయి. రేవంత్ రెడ్డి లాంటి చిల్లర నాయకుడికి కేబినెట్ అంటే అర్థం కాదు.. కేబినెట్ ఎట్ల పని చేస్తదో తెలియదు. రైతుల ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలు ముఖ్యం ఆయనకు. విచారణల పేరిట రేవంత్ రాక్షసానందం పొందుతున్నారు. నిజం నిలకడగా తేలుతుంది. కొన్ని రోజులు కాళేశ్వరం అని, ఫోన్ ట్యాపింగ్ అని, ఈ ఫార్ములా అని డ్రామాలు ఆడుతున్నారు. మంత్రి వర్గ విస్తరణ చేయలేని సీఎం..చివరకు శాఖలు కేటాయించు కోలేని అసమర్థ సీఎం రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణను తెచ్చింది కేసీఆర్ నాయకత్వం.. తెలంగాణను సస్యశ్యామలం చేసింది కాళేశ్వరం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్ పేర్కొన్నారు. కేసీఆర్‌ను కమిషన్ ముందు నుంచో బెడితే నీకు పైశాచిక ఆనందం వస్తుంది కానీ.. ఆయన ఖ్యాతి ఇసుమంత కూడా తగ్గదు అని కేటీఆర్ అన్నారు. ఆయన ఎప్పటికీ తెలంగాణ కోసం ప్రాణాన్ని పణంగా పెట్టిన ధీరుడే.. మీరంతా సూర్యుడిని అరచేత్తో ఆపాలనుకునే మూర్ఖులే! అని మండిపడ్డారు. బ్యాగులు మోసే మీకు భగీరథ ప్రయత్నాలు అర్థం కావడానికి ఎన్ని జన్మలైనా సరిపోవు. తెలంగాణ కన్నీళ్లు తుడిచిన కాళేశ్వరాన్ని అర్థం చేసుకోవడానికి మీ తెలివి సరిపోదు! ఎప్పటికీ చరిత్రలో నిలిచిపోయే వాస్తవం.. తెలంగాణని తెచ్చింది కేసీఆర్ నాయకత్వం.. తెలంగాణను సస్యశ్యామలం చేసింది కాళేశ్వరం! అని కేటీ-ఆర్ స్పష్టం చేశారు. చివరకు జై కేసీఆర్.. జై తెలంగాణ అని కేటీఆర్ నినదించారు. ఈ సందర్భంగా కెటిఆర్ వెంట బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అనేకులు ఉన్నారు.

### రఘువంశీ హత్యను
# అంగీకరించిన సోనమ్

మొదటి పేజీ తరువాయి...

అంగీకరించినట్టు సమాచారం. తన భర్త హత్యలో తన ప్రమేయం ఉన్నట్టు సోనమ్ అంగీకరించిందని సిట్ వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో సోనమ్ సోదరుడు గోవింద్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. తన సోదరే ఈ హత్య చేసినట్టు తాను నమ్ముతున్నానని, ఆమెను ఉరి తీయాలని గోవింద్ వ్యాఖ్యానించాడు

రాజా రఘువంశీ కుటుంబ సభ్యులను కలుసుకున్న గోవింద్ వారిని ఓదార్చాడు. వారికి క్షమాపణలు తెలియజేశాడు. ఈ కేసుకు సంబంధించిన ఆధారాలను చూస్తుంటే రాజా రఘువంశీ హత్యలో తన సోదరి ప్రమేయం ఉన్నట్టు అర్థమవుతోందని, ఆమెతో తమ కుటుంబం సంబంధాలు తెంచుకుందని గోవింద్ అన్నాడు. ఈ కేసులో నిందితులుగా ఉన్న వాళ్లందరూ సోనమ్ స్నేహితుడు రాజ్ కుశ్వాహాకు తెలిసిన వాళ్లే అని గోవింద్ ధ్రువీకరించాడు. ఈ కేసులో దోషిగా తేలితే తమ సోదరిని ఉరి తీయాలని గోవింద్ అన్నాడు. కాగా, రాజా రఘువంశీ కేసులో నిందితులందరినీ పోలీసులు బుధవారం షిల్లాంగ్ తీసుకెళ్లారు. అక్కడ సిట్ బృందం వీరిని విచారించింది. వారి ఎదుట సోనమ్ తన నేరాన్ని అంగీకరించినట్టు సమాచారం. దీంతో మెజిస్ట్రేట్ ఎదుట సోనమ్ వాంగ్మూలాన్ని రికార్డు చేయాలని, దానిని వీడియో టేప్ చేయాలని పోలీసులు భావిస్తున్నారు. సోనమ్ వాంగ్మూలం ఆధారంగా ఈ కేసు దాదాపు కొలిక్కివచ్చేలాగ కనిపిస్తోంది. మేఘాలయ పోలీసులు కేసులో ప్రధాన నిందితురాలైన రాజా రఘువంశీ భార్య సోనమ్‌ను ఉత్తరప్రదేశ్ నుంచి, రఘువంశీపై దాడిచేసి హతమార్చిన కిరాయి హంతకులను మధ్యప్రదేశ్ నుంచి ట్రాన్సిట్ రిమాండ్‌పై షిల్లాంగ్‌కు తీసుకొచ్చి సదార్ పోలీస్ స్టేషన్‌లో విచారిస్తున్నారు. ఈ విచారణ సందర్భంగా తన భర్త రాజా రఘువంశీని తానే హత్య చేయించినట్లు విచారణ సందర్భంగా మేఘాలయా పోలీసులు ఎదుట సోనమ్ ఒప్పుకున్నట్లు తెలిసింది. దీంతో ఆమె వాంగ్మూలాన్ని మెజిస్ట్రేట్ ఎదుట రికార్డ్ చేసేందుకు అధికారులు సిద్ధమయ్యారు. కాగా, మధ్యప్రదేశ్ రాష్ట్రం ఇండోర్‌కు చెందిన రాజా రఘువంశీ, సోనమ్ రఘువంశీ మే 11న వివాహం చేసుకున్నారు. మే 20న మేఘాలయకు హనీమూన్‌కు వెళ్లారు. ఈ క్రమంలో మే 23 నుంచి ఆ జంట ఆచూకీ లేకుండా పోయింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులకు జూన్ 2న ఉత్తర కాసీ కొండల్లోని లోతైన లోయలో రాజా రఘువంశీ మృతదేహం కనిపించింది. మిస్సింగ్ కేసును హత్య కేసుగా మార్చి దర్యాప్తు చేస్తున్న పోలీసులు నిందితుల నుంచి పలు వివరాలు రాబడుతున్నారు.

### యూపిఐ లావాదేవీలపై
# సర్‌ఛార్జీ విధించం

మొదటి పేజీ తరువాయి...

ప్రవేశపెట్టాలని కేంద్రం యోచిస్తున్నట్లు- ఆంగ్ల మీడియాలో కథనాలు వచ్చాయి. దీనిపై కేంద్రం స్పందించింది. అవన్నీ ఊహాగానాలే అంటూ కొట్టి పారేసింది. అధిక విలువైన డిజిటల్ లావాదేవీలను నిర్వహించేందుకు ఖర్చులు పెరుగుతున్నాయని బ్యాంకులు, చెల్లింపు సేవా సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయంటూ పలు మీడియా కథనాలు పేర్కొన్నాయి. దీంతో వీటికి సహకరించాలనే లక్ష్యంతో ఎండీఆర్ ఛార్జీలను విధించాలని కేంద్రం భావిస్తోందంటూ వార్తలు వచ్చాయి. వ్యాపారుల వార్షిక ఆదాయం ఆధారంగా కాకుండా, లావాదేవీ విలువ ఆధారంగా ఎండీఆర్ విధించేందుకు చర్చలు జరుగుతున్నాయని, యూపీఐ ద్వారా రూ.3,000కు పైబడిన లావాదేవీలపై ఈ ఛార్జీలు విధించే యోచనలో కేంద్రం ఉందనేది ఆ వార్తల సారాంశం. బ్యాంకులు, ఫిన్టెక్ సంస్థలు, ఎన్‌పీసీఐ వంటి వాటాదారులతో సంప్రదింపుల అనంతరం ఒకటి లేదా రెండు నెలల్లో యూపీఐ లావాదేవీలపై రుసుము విధించే విషయంపై నిర్ణయం తీసుకొనే అవకాశం ఉందని వార్తలు వచ్చాయి. అయితే అలాంటిదేమీ లేదంటూ కేంద్రం ఖండించింది. యూపీఐ లావాదేవీలపై ఎండీఆర్ వసూలు చేస్తారంటూ వచ్చిన వార్తలు పూర్తి ఊహాజనితమని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఈ ప్రచారం తప్పుదారి పట్టించేదిగా ఉందని తెలిపింది. నిరాధారమైన, సంచలనం సృష్టించే ఊహాగానాలు పౌరుల్లో అనవసరమైన అనిశ్చితి, భయాందోళనలకు కారణమవుతాయంటూ ఎక్స్‌లో పేర్కొంది. యూపీఐ ద్వారా డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని తెలిపింది. మూడేళ్ల ముందు వరకు యూపీఐ ఆధారిత చెల్లింపులను ప్రాసెస్ చేసేందుకు వ్యాపారులు కొంతమొత్తం ఛార్జీలను బ్యాంకులకు కట్టాల్సి వచ్చేది. అది కూడా ఒక శాతం లోపే ఉండేది. అయితే, యూపీఐ చెల్లింపులపై ఈ ఎండీఆర్ ఛార్జీలను 2022లో కేంద్రం తొలగించింది. అనంతరం ఈ ప్రాసెసింగ్ ఖర్చులను భర్తీ చేసేందుకు బ్యాంకులు, ఫిన్‌టెక్ కంపెనీలకు కేంద్రం సబ్సిడీలు ఇస్తూ వస్తోంది.

### నేడు రాజేంద్రనగర్, కిస్మత్ పూర్, హిమాయత్ సాగర్‌లలో

# విద్యుత్ సరఫరాల అంతరాయం



రాజేంద్రనగర్/బండ్లగూడ, జూన్ 11(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో గురువారం వివిధ మరమత్తుల నిమిత్తం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ దుర్గాప్రసాద్ తెలిపారు. సెక్షన్ పరిధిలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఓల్డ్ జలాల్ బాబా నగర్, న్యూ జలాల్ బాబా నగర్, 249 పిల్లర్ నెంబర్, మహమ్మదాబాద్, హ్యాపీ హెూమ్స్ ఫర్ టు, సహారా హెూమ్స్, పరమారెడ్డి హిల్స్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం 5:30 వరకు ఉప్పరపల్లి, చింతల్ మెట్, జలాల్ బాబా నగర్, మహమ్మదాబాద్, హ్యాపీ హెూమ్స్, హరినాథ్ రెడ్డి కాలనీ పరిసర ప్రాంతాలు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

**కిస్మత్ పూర్ లో...**

కిస్మత్ పూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో గురువారం మధ్యాహ్నం రెండున్నర నుండి సాయంత్రం 5:30 వరకు స్నేహిత హిల్స్ సబ్‌స్టేషన్ పరిధిలో గల ప్రాంతాలైన ఆరే మైసమ్మ ప్రధాన రహదారి, కాలిక నగర్, ఎన్ఎఫ్సీ కాలనీ, ఆదర్శనగర్ రోడ్ నెంబర్ 1, న్యూ కేర్ హాస్పిటల్, గాయత్రి నగర్, వికాస్ నగర్, ద్వారకా నగర్, యాదవ్ మిత్ర కాలనీ, శిరిడి సాయిబాబా కాలనీ, ప్రశాంత్ నగర్, కమ్యూనిటీ హాల్, భారతి నగర్, ఉదయం 9:30 నుండి 12:30 వరకు డాన్ బెస్కో విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన మ్యూచువల్ కాలనీ, ఖాళీ మందిర్, ఎన్ఎఫ్సీ కాలనీ, ఆదర్శనగర్, ఎక్సైజ్ అకాడమీ, సంధ్యా నగర్, జి ఆర్ నగర్, మాచన్నపల్లి ఎంక్లేవ్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ఏ మల్లేష్ రాజ్ తెలిపారు.

**హిమాయత్ సాగర్ లో...**

హిమాయత్ సాగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమత్రా నిమిత్తం గురువారం విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ అమర్ సింగ్ తెలిపారు. ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు ఇండస్ ర్యాలీ, సంజయ్ గాంధీనగర్, భవాని కాలనీ, బైరాగి గూడ, శివ సాయి నగర్, సుబ్రహ్మణ్య కాలనీ, రంగారెడ్డి కాలనీ, దత్తాత్రేయ కాలనీ, వాల్మీకి ఆశ్రమం, శివపురి, గంధంగూడ గృహాలు, వాంటేజ్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన వాంటెడ్ కాంప్లెక్స్, అర్జెంట్స్ విల్లాస్ లలో మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు హిమాయత్ సాగర్, గంధం గూడ, వెస్ట్ అండ్ కాలనీ, శాంతినగర్, లక్ష్మీ నగర్, హైదర్ షాకోట్ గ్రామం ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు వేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ అమర్ సింగ్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయా సెక్షన్ల ఇంజనీర్లు కోరారు.



సమావేశంలో పాల్గొన్న నాబార్డు చీఫ్ జనరల్ మేనేజర్ బి ఉదయ్ భాస్కర్

## సహకార రంగాన్ని బలోపేతం చేయడానికి మెరుగైన శిక్షణలు అవసరం

### నాబార్డు సీజీఎం బి ఉదయ్ భాస్కర్

బుద్వేల్, జూన్ 11(ప్రభాత ఉదయం) : తెలంగాణ రాష్ట్రంలో కో ఆపరేటివ్ ట్రైనింగ్ శిక్షణ సంస్థ ద్వారా సహకార రంగాన్ని బలోపేతం చేయడానికి తీసుకుంటున్న చర్యలు బాగున్నాయని నాబార్డు చీఫ్ జనరల్ మేనేజర్ బి.ఉదయ్ భాస్కర్ అన్నారు. బుధవారం రాజేంద్రనగర్ లోని కో ఆపరేటివ్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ (సీటీఐ) లో ప్రాజెక్టు మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాబార్డు చీఫ్ జనరల్ మేనేజర్ బి.ఉదయ్ భాస్కర్ మాట్లాడుతూ, క్రెడిట్, నాన్ క్రెడిట్ రంగాలలో శిక్షణ కోసం తగిన మాడ్యూల్లను తయారు చేసి శిక్షణ కార్యక్రమాలను చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. అందుకు తీసుకోవల్సిన జాగ్రత్తల గురించి ఆయన సీటీఐ నిర్వాహకులకు వివరించారు. 2025వ సంవత్సరాన్ని అంతర్జాతీయ సహకార సం వత్సరంగా పాటిస్తున్నట్లు ఆయన గుర్తు చేశారు. నాబార్ సహకారంతో సిటీఐ కొనుగోలు చేసిన శిక్షణ తరగతి గది పరికరాలను ఆయన ప్రారంభించారు. తెలంగాణ ఓ ఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ వై.కే రావు మాట్లాడుతూ, సహకార క్రెడిట్ నిర్మాణంలో వివిధ సేవా రం గాలను అధ్యయనం చేయాలని సూచించారు. వినూత్న శిక్షణ పద్దతుల ద్వారా కస్టమర్ల కు మెరుగైన సేవలను అందించడానికి ట్రైనీ ఉద్యోగులకు అవగాహన కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో రాజేంద్రనగర్ లోని సీటీఐ డైరెక్టర్ రాయప్ప, వరంగల్ డీసీసీబీ ల చీఫ్ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్లు, నాబార్డు, సీటీఐ ఉద్యోగులు పాల్గొన్నారు.




వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రధాన కార్యాలయం

## నేడు వ్యవసాయ విశ్వవిద్యాలయం 61వ వ్యవస్థాపక దినోత్సవం

బుద్వేల్, జూన్ 11(ప్రభాత ఉదయం) : ఈ నెల 12న మధ్యాహ్నం 3 గంటలకు రాజేంద్రనగర్ లో గల ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం 61వ వ్యవస్థాపక దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు వర్సిటీ ఉప కులపతి ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి శాసనమండలి సభ్యులు ప్రొఫెసర్ ఎం. కోదండరాం, వర్సిటీ విశ్రాంత వైస్ చాన్సలర్ డాక్టర్ సురవరం రఘువర్ధన్ రెడ్డి , విశ్రాంత ఐఏఎస్ అధికారి, మాజీ వైస్ చాన్సలర్ వి.నాగిరెడ్డి, ప్రముఖ జర్నలిస్టు పాశం యాదగిరి లు హాజరౌతారన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో ఈ సమావేశం నిర్వహించనున్నట్లు ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య తెలిపారు.



మైలార్ దేవుపల్లిలో అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమం లో పాల్గొన్న అధికారులు

## అంగన్వాడి కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### సీడీపీఓ కవిత

బుద్వేల్, జూన్ 11(ప్రభాత ఉదయం): మైలార్దేవుపల్లి డివిజన్ లో బుధవారం అమ్మ మాట ....అంగన్వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. శేరిలింగంపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కొనసాగింది. అంగన్వాడి కేంద్రాల వల్ల చిన్నారులకు, తల్లులకు కలిగే ప్రయోజనాలను వివరిస్తు అవగాహన కార్యక్రమం చేపట్టారు. విద్య పై ఆసక్తి పెంచే కార్యక్రమాలను చేపట్టడంపై దృష్టి సారించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీఓ కవిత, సూపర్వైజర్ పద్మజ, శారధ లు మాట్లాడుతూ, పిల్లల ఆరోగ్యం, విద్య పట్ల అంగన్వాడి కేంద్రాలు శ్రద్ధ చూపుతాయన్నారు. మాతృభాషలో మొదటి దశ విద్యను అందించడం, ఫౌష్టికాహారం అందించడం లాంటి కార్యక్రమాల ద్వారా చిన్నారుల సమగ్ర అభివృద్ధికి బాటలు వేయడం జరుగుతుందన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా కలిగే ప్రయోజనాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సునీత. కె. రాజేశ్వరీ. టి.వెం కటమ్మ. కనకవ్వ, అనిత. ఆయాలు ఎ.లక్ష్మీ. సీహెచ్ మంగాదేవి. జ్యోతి, స్థానిక నాయకులు బొల్ల వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.




లక్ష్మిగూడ అంగన్వాడీ 2 కేంద్రంలో స్వాగతం సుస్వాగతం కార్యక్రమంలో పాల్గొన్న అంగన్వాడీ టీచర్ బి చంద్రకళ

## లక్ష్మీగూడ అంగన్వాడీ-2 కేంద్రంలో స్వాగతం-సుస్వాగతం కార్యక్రమం

బుద్వేల్, జూన్ 11(ప్రభాత ఉదయం): అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులను ఆకర్షిం చడానికి బుధవారం లక్ష్మిగూడ - 2 అంగన్వాడీ కేంద్రంలో స్వాగతం - సుస్వాగతం కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్వాడీ టీచర్ బి.చంద్రకళ, ఆయా మహానంద ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. జూన్ ఒకటవ తేదీ నుంచి అంగన్వాడీ కేంద్రాలు ప్రారం భమైనప్పటికి చిన్నారులను. వారి తల్లిదండ్రులను ఆహ్వానించడానికి స్వాగతం - సు స్వాగతం అనే కార్యక్రమాన్ని చేపట్టాలని శేరిలింగంపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ కవిత, సూపర్వైజర్లు పద్మజ, శారధ లు తెలియజేయడం జరిగిందన్నారు. అంగన్వాడీ కేంద్రాలు చిన్నారులను సన్మార్గంలో నడిపించేవని గుర్తు చేశారు. చిన్నారులకు గౌరవంగా స్వాగతం పలుకుతు, వారితో ఆట పాటలు ఆడించారు. చిన్నారులకు గుడ్డు బిరియాని వంట చేసి వడ్డించారు. ఈ సందర్బంగా అంగన్వాడీ టీచర్ చంద్రకళ మాట్లాడుతూ. అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు ప్రతిఅంగన్వాడీ టీచర్ చంద్రకళ మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు ప్రతి రోజు గ్రుడ్డు, పప్పు అన్నం పెట్టడం జరుగుతుందన్నారు. ఏడు నెలల నుంచి మూడు సంవత్సరాల లోపు చిన్నారులకు బాలామృతం తో పాటు నెలకు 16 గుడ్లు ఇస్తామన్నారు. బాలింతలకు, గర్భిణీలకు రోజుకు ఒక గుడ్డు, 200 గ్రాముల పాలు, అన్నం వండి పెట్టడం జరుగుతుం దన్నారు. ఇంత చక్కటి అవకాశం కల్పిస్తున్న అంగన్వాడీ కేంద్రాల సేవలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో చిన్నారుల తల్లులు మమత, లత, మీనా తదితరులు పాల్గొన్నారు.



### నేడు సాయంత్రం 6గంటలకు ఉద్యోగ నేత

## ఎం శ్రీనివాస్ యాదవ్‌కు సన్మానం

బుద్వేల్, జూన్ 11(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో 1984 , 85వ విద్యా సంవత్సరంలో 10 వ తరగతి చదువుకున్న విద్యార్థుల ఆద్వర్యంలో ఈ నెల 12 న సాయంత్రం 6 గంటలకు తమతో పాటు చదువుకున్న రాజేంద్రనగర్ తాలూకా ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ ఎం శ్రీనివాస్ యాదవ్ ను సన్మానించనున్నట్లు పూర్వ విద్యార్థులు వై శ్రీధర్, అప్పారెడ్డి గూడెం భీమయ్య, బి. ఆంజనేయులు, సయ్యద్ హిదాయతుల్లా షఫీ లు ఓ ప్రకటన లో తెలిపారు. శ్రీనివాస్ యాదవ్ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా కూడా ఎన్నికయ్యారన్నారు. భవానీ కాలనీ లోని శ్రీనివాస్ యాదవ్ నివాసం లో ఈ కార్యక్రమం ఉ ంటుందన్నారు. 1984, 85 బ్యాచ్ విద్యార్థులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు.

### కేసీఆర్‌కు సంఘీభావంగా బీఆర్‌కే భవన్‌కు చేరుకున్న

# రాజేంద్రనగర్ నాయకులు

బుద్వేల్, జూన్ 11(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ సర్కిల్ నుంచి బుధవారం నగరంలోని బూర్గుల రామక్రిష్ణరావు భవన్ (బీ ఆర్ కే) వద్దకు వందల సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తరలివెళ్లారు. బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆదేశాల మేరకు రాజేంద్రనగర్ సర్కిల్ కు చెందిన కార్పోరేటర్ పి.అర్చన జయప్రకాశ్, కొలన్ సుభాష్ రెడ్డి, ఎస్.వెంకటేశ్, జాలిగం చిత్తారి, సోమ శ్రీనివాస్ గుప్తా, అక్కెం రాఘవేందర్ యాదవ్, లక్ష్మీరాజ్, బుదేవి తదితరులు నాయకత్వంలో ఆ పార్టీ కార్యకర్తలు బీఆర్ కే భవన్ కు చేరుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతుల కోసం అహర్నిషలు శ్రమించి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను కావాలనే కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ పేరుతో పిలిపించడం బాధాకరమన్నారు. జాతీయ మీడియా తో పాటు అనేక మంది కాళేశ్వరం ప్రాజెక్టును చూసి అప్పట్లో ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ ను మెచ్చుకున్నారని గుర్తు చేశారు. అందుకే బీఆర్కే భవన్ కు వస్తున్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు సంఘీభావం తెలుపడానికి పెద్ద సంఖ్యలో రావడం జరిగిందన్నారు. కార్యక్రమంలో నాయకులు డి.రమేశ్ ముదిరాజ్, నోముల ప్రాజెక్టును చూసి అప్పట్లో ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ ను మెచ్చుకున్నారని గుర్తు చేశారు. అందుకే బీఆర్కే భవన్ కు వస్తున్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు సంఘీభావం తెలుపడానికి పెద్ద సంఖ్యలో రావడం జరిగిందన్నారు. కార్యక్రమంలో నాయకులు డి.రమేశ్ ముదిరాజ్, నోముల రాము యాదవ్, మైసిరెడ్డి, ఎడ్లకాడి సూర్యం, గుమ్మడి కుమార్, జి.రాజు, జగదీశ్, ప్రవీణ్, భగవాన్ దాస్, దుర్గేశ్, సరితా మహేశ్. ఎస్. అశోక్ తదితరులు ఉన్నారు.




బీ ఆర్ కే భవన్ వద్ద బీ ఆర్ ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి తదితరులు

## కెసిఆర్ నిబద్ధ రాజకీయనేత:

### హరీష్ రావు

హైదరాబాద్, జూన్ 11(ప్రభాత ఉదయం): తెలంగాణ ప్రజల పట్ల కేసీఆర్ నిబద్ధత అచంచలమైనదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు కొనియాడారు. కాళేశ్వరం వంటి పరివర్తన ప్రాజెక్టులను ప్రజలకు అందించారని పేర్కొన్నారు. ఇతరులు అధికారం వెంటబడితే.. కేసీఆర్ మన జీవితాలను మార్చారు. కాంగ్రెస్ కుట్ర గానీ, విచారణ కమిషన్ గానీ కేసీఆర్ ఘనతను తుడిచిపెట్టలేవు. తెలంగాణ కోసం కేసీఆర్ చేసిన త్యాగాలు సాటిలేనివి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. చివరగా జై తెలంగాణ.. జై కేసీఆర్ అని నినదించారు.



# ఉచిత చేప పిల్లలకు బదులుగా మత్స్య సొసైటిల అకౌంట్లలో నగదు జమ చేయాలి

### ఎన్ సి డి సి, ఎన్ ఎఫ్ డి బి, స్కీములు కొనసాగించాలి.

### మత్స్యకారులకు 90 శాతం సబ్సిడీలతో రుణాలు ఇవ్వాలి:టీ ఎం కే ఎం కే ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేల్లెల బాలకృష్ణ



చెన్నూర్, జూన్ 11. (ప్రభాత ఉదయం): తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం (టీ ఎం కే ఎం కే ఎస్) మంచిర్యాల జిల్లా కమిటీ అధ్వర్యంలో ఉచిత చెప పిల్లలకు బదులుగా మత్స్య సోసైటిల అకౌంట్లలో నగదు జమ చేయాలని, మంచిర్యాల చార్వక హాస్పిటల్ మత్స్యకారుల ముఖ్య నాయకుల సమావేశం బోడింకి మహేష్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లేల్లెల బాలకృష్ణ తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం (టీ ఎం కే ఎం కే ఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, హాజరై మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఎన్ సి డి సి, ఎన్ ఎఫ్ డి పి, స్కీములు పునరుద్ధరించాలని, తద్వారా మత్స్యకారులకు టు వీల్లర్, ఫోర్ విల్లర్, వాహనాలు 90 శాతం సబ్సిడీ తో రుణాలు మంజూరు చేయాలని, మత్స్యకారులు సహజంగా మరణిస్తే ఇన్సూరెన్స్, ఎక్స్ గ్రేషియో, లాంటి స్కీంలు అమలు జరగడం లేదు. ఇన్సూరెన్స్ కంపెనీలు చిన్న చిన్న కారణాలు చెప్పి వచ్చే ఇన్సూరెన్స్ ఎక్స్ గ్రేశీయో ఇవ్వడం లేదని ఇలాంటి పద్ధతి సరైనది కాదని ఇలాంటి చర్యల వల్ల పెద మత్స్యకారుల కుటుంబాలు పెద్ద దిక్కును కోల్పోయి రోడ్డున పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. సహజంగా మరణించిన 10 లక్షల రూ, ఇన్సూరెన్స్ ఎక్స్ గ్రేశీయో ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో 10ఎకరాల స్థలం కేటాయించి 10కోట్ల రూ, అధునాతన చేపల మార్కెట్ నిర్మించాలని డిమాండ్ చేశారు. మత్స్యకారుల నాబార్డు, ఎన్ సి డి సి, ఎన్ ఎఫ్ డి బి, కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఎత్తేసింది. జల వనరులను, రిజర్వాయర్లను మత్స్యకారుల నుండి దూరంచేసి పెద్దపెద్ద కార్పొరేట్లకు అప్పగిస్తున్నారు. వేలాదిమంది మత్యకారులను గంగమ్మకు, చేపలవేటకు దూరంచేస్తూ మత్స్యకారుల పొట్టలుకొడుతున్నారని విమర్శించారు. మత్స్యకారుల సమస్యలను పరిష్కరించాలని, లేదంటే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బోడెంకి చందు జిల్లా కార్యదర్శి, మత్స్యకారనాయకులు గుమ్ముల శ్రీనివాస్, పెద్దపల్లి మధునయ్య, బోడెంకి మహేష్, పందిరి రమాదేవి, నేన్నెలా మల్లేశ్వరి, పానేం రాజన్న, గగ్గూరి రాజన్న, జింక బాపు, నాగుల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సమావేశంలో కమిటీ పలు నిర్ణయాలు తీసుకున్నారు

1. ప్రతి మత్స్య సొసైటీ ఉచిత చాప పిల్లలకు బదులు సొసైటీ ఖాతాలో నగదు జమ చేయాలని ముఖ్యమంత్రి కి లేఖ వ్రాసి, రిజిస్టర్ పోస్ట్ చేయాలని నిర్ణయం చేయడం జరిగింది. 2. జూలై 7వ తేదీన మత్స్యకారుల సమస్యలపై జిల్లాస్థాయి సదస్సు నిర్వహించాలని నిర్ణయించాం, అని వారు తెలిపారు.



రంగారెడ్డి జిల్లా విద్యాశాఖాదికారి సుశీందర్ రావు కు వినతి పత్రం అందచేస్తున్న టియుడబ్ల్యుజే రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎం డి సలీం పాషా, రాజేంద్రనగర్ సర్కిల్ అధ్యక్షులు మేకల దామోదర్ రెడ్డి తదితరులు

## జర్నలిస్టుల పిల్లలకు స్కూల్ ఫీజులో 50 శాతం రాయితీ కల్పిస్తు ఉత్తర్వులు జారీ చేయడం సంతోషకరం

### టీ యుడబ్ల్యుజె రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎం డి సలీం పాషా

బుద్వేల్, జూన్ 11(ప్రభాత ఉదయం): రంగారెడ్డి జిల్లాలో గల ప్రైవేటు విద్యా సంస్థలలో జర్నలిస్టుల పిల్లలకు ఫీజులలో 50 శాతం రాయితీ ని ఇవ్వాలని జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్ రావు ఉత్తర్వులు జారీ చేయడం సంతోషకరమని టీయుడబ్ల్యుజే రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎం.డి సలీం పాష, రాజేంద్రనగర్ మండల అధ్యక్షుడు మేకల దామోదర్రెడ్డి, ఉపాధ్యక్షుడు వర్కాల చందు, ప్రచార కార్యదర్శి ఎం.ప్రేంసాగర్ లు అన్నారు. అందుకోసం ప్రొసిడింగ్స్ నెం. 1311ను విడుదల చేయడం సంతోషించదగ్గ విషయమన్నారు. అందుకోసం సహకరించిన జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సత్యనారాయణ, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీశైలం, మంచర్ల శ్రీనివాస్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. జర్నలిస్టులు అందరు ఐఖ్యంగా ఉంటే అన్ని సమస్యలను సులభంగా పరిష్కరించుకోవచ్చున్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన జర్నలిస్టులందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న ఏసీపి కిషన్, సీనియర్ నాయకులు ఎం. భీమ్ రెడ్డి

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఏసీపి కిషన్, సీనియర్ నేత ఎం భీమ్ రెడ్డి

కొత్తకోట, జూన్ 11(ప్రభాత ఉదయం) కొత్తకోట పట్టణ కేంద్రంలోని ఆనంద్ కన్వెన్షన్ హాల్ లో జరిగిన నాటవెల్లి మాజీ సర్పంచ్ ఎద్దుల కృష్ణయ్య కుమారుడి ఓం శ్రీ కుమార్ , ప్రియాంక వివాహ రిసెప్షన్ వేడుకలకు మండలం కు చెందిన పలువురు నాయకులు హాజరయ్యారు. చేవెళ్ల ఏసిపి బి. కిషన్ , మండల సీనియర్ నేత మూలమల్ల భీమ్ రెడ్డి, న్యాయవాది వేణుగోపాల్ యాదవ్ , మొద్దు హనుమంత్ రెడ్డి, భారతి విద్యమందిర్ కరస్పాండెంట్, సీనియర్ పాత్రికేయులు శ్యాంసుందర్ రెడ్డి, శ్రీనివాసులు, నరేష్ సాగర్, భాను ప్రకాష్,రెడ్డి శేఖర్ యాదవ్ ,హనుమంతు యాదవ్ ,తదితరులు ఉన్నారు.

## మంత్రి వాకిటి శ్రీహరిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్

మక్తల్, జూన్ 11(ప్రభాత ఉదయం) ఇటీవల తెలంగాణ రాష్ట్ర నూతన మంత్రిగా ప్రమాణస్వీకరణ చేసిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ని బుధవారం మక్తల్ లోని ఆయన నివాసంలో పలువురు నాయకులు సన్మానించారు. గురువారం అమరచింత మండలం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఈర్లదిన్నె మాజీ సర్పంచ్ చుక్క లక్ష్మమ్మ చిన్న ఆశిరెడ్డి దంపతులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.



మంత్రి వాకిటి శ్రీహరికి పుష్పగుచ్చం అందజేస్తున్న ఈర్లదిన్నె మాజీ సర్పంచ్ చుక్క లక్ష్మమ్మ చిన్న ఆశి రెడ్డి లు

### అలంపూర్ శ్రీ జోగులాంబ దేవస్థానాన్ని సందర్శించిన

## దేవాదాయ శాఖ ప్రధాన కార్యదర్శి శైలజ రామయ్యర్

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 11(ప్రభాత ఉదయం) అలంపూర్ శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయాన్ని బుధవారం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నారెడ్డి ,జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ లతో కలిసి దేవదాయ శాఖ ప్రధాన కార్యదర్శి శైలజ రామయ్య సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి మరియు శ్రీ జోగులాంబ అమ్మవారి దేవాలయాలలో భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు పౌరాణిక సంప్రదాయం ప్రకారం పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామిని దర్శించుకుని అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. విఘ్నేశ్వర పూజ కూడా చేశారు. అనంతరం శ్రీ జోగులాంబ అమ్మవారి ఆలయాన్ని దర్శించుకొని, అమ్మవారికి విశిష్ట పూజలు అర్పించారు. ఈ పూజా కార్యక్రమాలన్నీ సంప్రదాయ పద్ధతిలో, నిత్య దేవదర్శన నియమాల ప్రకారం నిర్వహించబడ్డాయి. కార్యక్రమ ముగింపులో ఆలయ అర్చకులు అమ్మవారి కటాక్షం సూచించే శేష వస్త్రాలను, పవిత్ర ప్రసాదాన్ని అందజేసి అతిథులకు ఆశీర్వాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ,నర్సింగ రావు,అలంపూర్ మాజీ శాసన సభ్యులు సంపత్ కుమార్, ఆలయ కమిటీ చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి,అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడప్ప,ఆర్డీవో అలివేలు, ఆర్కిటెక్ట్ సూర్య నారాయణ మూర్తి, టెంపుల్ డిజైనర్ గోవింద హరి,ఈ.ఓ పురేందర్,తహసీల్దార్ మంజుల, మున్సిపల్ కమిషనర్ చంద్ర శేఖర్, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని హారతిని తీసుకుంటున్న శైలజ రామయ్యర్..



ఆలయం ధ్వజస్తంభం వద్ద అధికారులు, స్థానిక నాయకులతో శైలజ రామయ్య



వ్యవసాయానికి సాయం అరకకు ఊతం వృషభం సమృద్ధికి చిహ్నం
నంది అందుకే పరమ శివుని వాహనమయ్యింది
అందరికీ ఏరువాక శుభాకాంక్షలు
(ఈ కోడె పేరు భీముడు, చాలా క్యూట్ గా కనిపిస్తే బొమ్మ గీసేసా...
పాపం ఇప్పుడు ఇది లేదు) -రూప



## అనర్హులకే ఇందిరమ్మ ఇళ్ళా

### ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో అవకతవకలు

### చెన్నూరు ఎమ్మెల్యే కళలపై నీళ్లు జల్లుతున్న కాంగ్రెస్ నేతలు

చెన్నూర్, జూన్ 11. (ప్రభాత ఉదయం) : తెలంగాణ రాష్ట్రంలో పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అధికారుల సహకారంతో శనిగకుంట మత్తడి పేల్చివేతకు మూల కారకుడైన ఓ కాంగ్రెస్ నేత దుర్వియోగం వల్ల నీరుగారి పోతుంది. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో నిబంధనలను పాతరేసి సగం మంది అనర్హుల పేర్లను లబ్ధిదారులుగా ధ్రువీకరిస్తూ గూడు లేని నిరుపేదలకు తీరని అన్యాయం చేసిన ఘనత మంచిర్యాల జిల్లాలో కోటపల్లి కాంగ్రెస్ నేతలు, ప్రభుత్వ అధికారులకే దక్కుతుంది. కోటపల్లి మండలం సిర్సా గ్రామ పంచాయతీలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో ఎంపిడిఓ, వెరిఫికేషన్ అధికారుల అధికార దుర్వినియోగానికి నిలువ నీడ లేని, దారిద్ర్య రేఖకు దిగువనున్న పేదలకు తీవ్ర అన్యాయం జరుగనుంది. ఒకవైపు కాంగ్రెస్ ప్రజా పాలనలో పేదలకు లబ్ధి చేకూరాలని ఎమ్మెల్యే వివేక్ యోచిస్తుంటే, మరోవైపు ఓ చోటా నాయకుడు అతని అనుచరులు మాత్రం ఆయనకు చెడ్డపేరును మూటగట్టే పనిలో నిమగ్నమయ్యారు. ఎమ్మెల్యే పేరు చెప్తూ అధికారులను బెదిరిస్తూ అనర్హులను లబ్ధిదారుల లిస్ట్ లో చేర్చి కాంగ్రెస్ ప్రభుత్వంపై, స్థానిక ఎమ్మెల్యేపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. అయితే, కోటపల్లి ఎంపిడిఓ వీరితో లాలూచీ పడ్డారా? వారి బెదిరింపులకు బయపడ్డారా? తెలియదు గానీ, లబ్ధిదారుల ఎంపికలో ప్రభుత్వ ఉద్యోగినని మర్చిపోయి, నాయకుల పక్షపాతిగా సుమారు సగం అనర్హుల పేర్లతో జాబితా తయారు చేసి బాధ్యతా రహితంగా వ్యవహరిస్తున్నారు. అనర్హుల పేర్లు చేర్చడంపై ఎమ్మెల్యే పేరును వాడుకుంటూ, చోటా నాయకుడి ప్రోత్బలంతో ఎంపిడిఓ నే ఈ తతంగం అంతా నడిపిస్తున్నారా?. అసలు దొంగలు ఎవరన్నది తేలాల్సిన అవసరముంది. ఇప్పటికైనా అనర్హుల పేర్లను తొలగించి, అర్హులైన నిరుపేదలను చేర్చుకుంటే, రాబోయే పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ కి గడ్డుకాలమే ఎదురవనుంది.



## విజేతలకు నగదు అందజేత

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 11(ప్రభాత ఉదయం)ఏరువాక పౌర్ణమిని పండుగ సందర్భంగా బుధవారం ధరూర్ మండలం పార్చర్ల గ్రామంలో ద్విచక్ర వాహనదారులకు స్లో బైక్ రేసింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గెలుపొందిన విజేతలకు నగదు బహుమతిని అందజేశారు. మొదటి బహుమతి రూ.2016, రెండవ బహుమతి రూ.1016 నగదును నిర్వాహకులు అందజేశారు.

# రైతుల ఉసురుపోసుకుంటున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

**భూములను, అటవీని కార్పొరేట్ సంస్థలకు అప్పగించడం కోసమే అటవీ భూములు చేసుకుంటున్న రైతులపై ఫారెస్ట్ శాఖ జులుం**

**బీజేపీ, మోడీ ప్రభుత్వ ఆదేశాలతోనే, రైతులపై ఫారెస్ట్ శాఖ నిర్బంధం**

**చోద్యం చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వం**

**భూములు లాక్కోవడమే లక్ష్యంగా రెచ్చిపోతున్న ఫారెస్ట్ అధికారులు.**

**జిల్లాలో ముగ్గు ఎమ్మెల్యే లు, ఎంపీ ఉండి రైతులకు ఎం లాభం**

**పోరు బాటకు సిద్ధం కావాలని రైతులకు (ఏఐకేఎస్) పిలుపు.**



చెన్నూర్, జూన్ 11. (ప్రభాత ఉదయం) : వేమనపల్లి మండలం బుయ్యారం గ్రామంలో ఈ రోజు తెలంగాణ రైతు సంఘం (ఏఐకేఎస్) మండల జనరల్ బాడీ సమావేశం %+%.లక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంకె రవి (ఏఐకేఎస్) జిల్లా అధ్యక్షుడు హాజరై, ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మండలంలో గత కొన్ని నెలలుగా ఫారెస్ట్ శాఖ అధికారులు రైతులు, ఆదివాసీలు సాగు చేసుకుంటున్న భూములను లాక్కోవడం కోసం దుర్మార్గంగా వ్యవరిస్తున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, మోడీ ప్రభుత్వం చేసిన మూర్ఖత్వపు నిర్ణయాల మూలంగా మండలంలోని రైతులు తరతరాలుగా సాగు చేసుకుంటున్న, భూములను ఫారెస్ట్ శాఖ అధికారులు రైతులపై దౌర్జన్యాలు చేస్తూ అక్రమ కేసులు పెట్టి భూములను లాక్కోవడం జరుగుతుంది. 2006 అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలం చెందడం మూలంగా నేటికీ పోడు సాగు భూములకు ఇంక హక్కు పత్రాలను ఆదివాసీలు, పేదలు రైతులు పొందాలేక పోయారు. మరో ప్రక్క 2006, 2007, 2008, లో అప్పటి ప్రభుత్వం భూపంపిణీ ద్వారా ఇచ్చిన పట్టా భూములను కూడ సాగు చేసుకోకుండా అడ్డుకోవడం, అక్రమ కేసులు పెట్టడం జరుగుతుంది. మరో ప్రక్క తమ ప్రభుత్వ తప్పులను కప్పి పుచ్చుకోడం కోసం బీజేపీ నాయకులు రైతుల తరుపున పోరాటాలు చేస్తున్నట్లుగా డ్రామాలాడుతున్నారు. ఫారెస్ట్ శాఖ గుంజుకున్న ప్రతి ఎకరా భూమి బీజేపీ మోడీ ప్రభుత్వం, చేసిన నిర్ణయాల మూలంగానే, తమ రాష్ట్రంలో ఆదివాసీలపై, పేద రైతులపై ఫారెస్ట్ శాఖ అధికారులు దౌర్జన్యాలు చేస్తూ భూములు లాక్కోవడం, రైతులపై అక్రమ కేసులు బనాయించడం, ట్రాక్టర్లను లాక్కపోవడం చేస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం, సొద్యం చూస్తున్నట్లుగా ఉన్నది. జిల్లాలో ఉన్న ఎమ్మెల్యే లు ఎంపీ, ఎం చేస్తున్నారని, ఈ సందర్భంగా అడుగుతున్నం, అని వారు అన్నారు. తమ భూములను కాపాడుకోవడం కోసం ఆదివాసీలు, రైతులు పోరు బాటకు సిద్ధం కావాలని ఏఐకేఎస్, మంచిర్యాల జిల్లా కమిటీ పిలుపునిస్తుంది. ఈ సమావేశంలో మరమాల మల్లీశ్వరి, టాగ్స్ జిల్లా ఉపాధ్యక్షురాలు, కామేర మధుకర్, కేవీపీస్ నెన్నేల మండల నాయకులురామన్న, రైతులు తదితరులు పాల్గొన్నారు.



గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయం వద్ద రైతులు

## రామకృష్ణాపురం గ్రామంలో ఘనంగా ఏరువాక పౌర్ణమి

**పాడిపంటలతో విరజిల్లాలని స్వామివారిని కోరుకున్న రైతులు**

కొత్తకోట, జూన్ 11 (ప్రభాత ఉదయం) కొత్తకోట మండలంలోని రామకృష్ణాపురం గ్రామంలో ఏరువాక పౌర్ణమి వేడుకలు రైతులు ఘనంగా నిర్వహించారు. గురువారం ఏరువాక పౌర్ణమి సందర్భంగా గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయం వద్ద రైతులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ ఏడాది పాడి పంటలు బాగా పండాలని, బాగా వర్షాలు పడాలి, రైతులు సుఖ సంతోషాలతో కళకళలాడాలి స్వామి వారిని కోరుకున్నారు.ఏరువాక పౌర్ణమి సందర్భంగా ట్రాక్టర్ల తో రైతులు ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు యువకులు, పెద్దలు అందరు పాల్గొని ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.



టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాద పూర్వకంగా కలిసిన ఝాన్సీ రెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే

## టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఝాన్సీరెడ్డి

జనగామ, జూన్ 11(ప్రభాత ఉదయం): పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి కి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ పదవి లభించిన సందర్భంగా బుధవారం నాడు టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ని హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి, తనకు అవకాశం కల్పించినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.. ఈ సందర్భంగా పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి కూడా పాల్గొని అభినందనలు తెలియజేశారు.. పార్టీ పట్ల నిబద్ధతకు ఇది గుర్తింపు, బాధ్యతగా భావించి ప్రతి ఒక్క కార్యకర్తను మద్దతుగా నడిపించేందుకు కృషి చేస్తాను అని ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు పేర్కొన్నారు.. పాలకుర్తి నుంచి రాష్ట్ర స్థాయికి వెళ్ళిన ఈ పదవి, మహిళా నేతలకు ప్రేరణగా నిలుస్తుందని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు.



## గణేష్‌నగర్‌లో తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలి

**అల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**

కూకట్‌పల్లి, జూన్ 11 (ప్రభాత ఉదయం) శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని గణేష్ నగర్ కాలనీలో మంజీర వాటర్ ప్రెజర్ తక్కువరావడంతో త్రాగు నీటి సమస్యతో ఇబ్బందిపడుతున్నామని కాలనీ లోని మహిళలు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కార్యాలయానికి వచ్చి వారి సమస్యను కార్పొరేటర్ దృష్టికి తీసుకు వచ్చారు. సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి గణేష్ నగర్ లో త్రాగు నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జల మండలి వారు కాలనీకి వచ్చి సమస్యను పరిశీలించి ప్రెజర్ ఎక్కువ వచ్చేలా చేస్తారని కాలనీ వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, గణేష్ నగర్ కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ భూముల వేలం కాంగ్రెస్ పార్టీ దిగజారుడు రాజకీయం

**మాధవరం కాంతారావు**

**కూకట్ పల్లి బిజెపి నేతల అరెస్ట్.. హైటెన్షన్ వాతావరణం**

కూకట్‌పల్లి, జూన్ 11 (ప్రభాత ఉదయం)

పేదలకు చెందాల్సిన కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు భూములను వేలం పాట పేరుతో అన్యాక్రాంతం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేస్తున్న కూకట్ పల్లి బిజెపి నాయకులను బుధవారం పోలీసులు అరెస్టు చేసి కేపిహెచ్బి స్టేషన్ కు తరలించారు. కాగా విషయం తెలుసుకున్న కూకట్ పల్లి అసెంబ్లీ బిజెపి ఇంచార్జీ మాధవరం కాంతారావు అరెస్టైన పార్టీ శ్రేణులకు కలిసి పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పేదలకు చెందాల్సిన ప్రభుత్వ స్థలాలను వేలం పేరుతో కాంగ్రెస్ పార్టి వ్యాపారం చేస్తుందని ఆరోపించారు. ఎన్నికల్లో 420 హామీలను అమలు చేసేందుకు ఇలాంటి నీచ స్థితికి దిగిజారధ రేవంత్ సర్కార్ ను ప్రశ్నించేందుకు శాంతియుత నిరసన తెలుపుతున్న బిజెపి శ్రేణులను దౌర్జన్యంగా అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండిస్తూ.. ప్రభుత్వ భూములను ఇందిరమ్మ ఇండ్లకు గానీ, కాలనీ ప్రజల సౌకర్యార్థం పార్క్ గా తీర్చిదిద్దాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మధు గౌడ్, బాలాజీ నగర్ 115 డివిజన్ అధ్యక్షుడు వినోద్ కుమార్ గౌడ్, నాయకులు గోపి, గురుప్రసాద్, తోట రమేష్, వెంకటరమణ, సత్యనారాయణ, రాములు, అనీల్, అనూష్, రేవతి, రేణుక, కార్యకర్తలు ఉన్నారు.



## మాడల్ మార్కెట్ పనులు వేగవంతం కావాలి

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

జనగామ, జూన్ 11 (ప్రభాత ఉదయం): జిల్లా కేంద్రం లో దయానిలయం వద్ద నిర్మాణమవుతున్న ఇంటిగ్రెటెడ్ వెజ్, నాన్ వెజ్ మార్కెట్ పనులను వేగవంతం గా పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మార్కెట్ నిర్మాణ పనులను పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. పట్టణ వాసుల సౌలభ్యం కోసం నిర్మాణం చేపట్టిన మాడల్ మార్కెట్ పనులను నెలరోజుల్లో పూర్తి చేయలని మున్సిపల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డి.ఈ, ఏ.ఈ తదితరులు పాల్గొన్నారు



## మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని మర్యాదపూర్వకంగా కలిసిన బండి రమేష్

కూకట్‌పల్లి, జూన్ 11 (ప్రభాత ఉదయం) టిపిసిసి ఉపాధ్యక్షులుగా నియమితులైన కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ బుధవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకుని, పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో సత్కరించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని కష్టపడి పనిచేసి పార్టీని మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని, కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉండాలని ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావు రమేష్ కి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంసీ చైర్మన్ పుష్పారెడ్డి, కూకట్ పల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, శివ చౌదరి, రమణ తదితరులు పాల్గొన్నారు .



బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు సంబందించిన గోడ పత్రిక ను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్

## బాలల హక్కులను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత

జనగామ,జూన్ 11(ప్రభాత ఉదయం): ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని జూన్ 11 వ తేదీన పురస్కరించుకొని బుధవారం కలెక్టర్ కార్యాలయంలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు జిల్లా కార్మిక సంక్షేమ శాఖ, జిల్లా సంక్షేమ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో పోస్టర్ ను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ షేక్ బాషా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లల బాల్యాన్ని, హక్కులను పరిరక్షించడం మనందరి బాధ్యత అన్నారు. పిల్లలు ఆటపాటలతో విద్యను అభ్యసించేలా చేయడం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలన్నారు. జిల్లాను 'బాల కార్మిక రహిత జిల్లా'గా తీర్చిదిద్దే దిశగా చర్యలు తీసుకోవాలని, పిల్లలకు అనుకూలమైన విద్యా వాతావరణం కల్పించాలన్నారు. తల్లిదండ్రులు సమాజంలో బాల కార్మికత్వానికి వ్యతిరేకంగా అవగాహన పెంపొందించాలని, చట్టాలను కఠినంగా అమలు చేయడమే కాకుండా, మానవీయ దృక్పథంతో స్పందించాలని, పాఠశాలలకు దూరంగా పిల్లలు ఎవరూ ఉండరాదన్నారు. బాల్యాన్ని పరిరక్షించడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకోవాలని, సంబంధిత శాఖలు, యంత్రాంగాలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా బాల కార్మికులపై అవగాహన కొరకు ర్యాలీలు చేపట్టాలని, అధికారులతో చర్చా వేదికలు ఏర్పాటు చేయాలని, బాల కార్మికుల గుర్తింపు కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఫ్లోరెన్స్ ,జిల్లా సహాయ కార్మిక శాఖ అధికారి కుమారస్వామి, జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న , బాలల సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ ఉప్పలయ్య, జిల్లా బాలల పరిరక్షణ అధికారి రవికాంత్, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ రవికుమార్, స్కోప్ ఎన్జీవో కోఆర్డినేటర్ మనోజ్ కుమార్, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీకి

# బలం, బలగం బండి రమేష్

**ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి**

కూకట్‌పల్లి, జూన్ 11 (ప్రభాత ఉదయం) తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షునిగా నియమితులైన పేద మధ్యతరగతి, బడుగు, బలహీన శ్రామిక వర్గాల ఆశాజ్యోతి బండి రమేష్ ను వారి నివాసంలో ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాధిరెడ్డి యుగంధర్ రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీ కోసం కష్టపడే తత్వం ఉన్న బండి రమేష్ కు ఉపాధ్యక్షుడుగా నియమించడం హర్షణీయం అన్నారు. కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేవిధంగా ఆయన కృషి చేస్తారని తనకు పూర్తి విశ్వాసం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ ఎస్సీ సెల్ అద్యక్షుడు బందీగా బాలనర్సింహా, మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఫిషేర్మన్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల నరేందర్, బాలానగర్ డివిజన్ ఉపాధ్యక్షులు మాదరి శ్రీనివాస్, ముప్పురి బాలరాజు, ఎస్కే వాహజ్ తదితరులు పాల్గొన్నారు.





## బలహీనవర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

వరంగల్ జూన్ 11, (ప్రభాత ఉదయం బ్యూరో): బలహీన వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లక్ష్యం అని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. వరంగల్ నగరంలోని 11వ డివిజన్ రంగంపేట, 29వ డివిజన్ రామన్నపేటలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే ,మేయర్ గుండు సుధారాణి పూజ చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పలాలు అందరికీ అందేలా కృషి చేస్తున్నామని, ఇందిరమ్మ ఇళ్లతో పేదలకు చిరకాల వాంఛ నెరవేర్చడం తన బాధ్యత అని ఎమ్మెల్యే అన్నారు.



## వరదనీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం కల్వర్టు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

వరంగల్ జూన్ 11, (ప్రబాత ఉదయం బ్యూరో): ప్రజలకు మౌలిక వసతులు కల్పించుటకు ప్రభుత్వ యంత్రాంగం పనిచేస్తుందని ప్రజల జీవన విధానం మెరుగుపరచడమే తమ లక్ష్యం అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. వరంగల్ నగరంలోని పోతన నగర్ లో వరద నీటి నిలువ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం 75 లక్షలతో కల్వర్టు నిర్మాణ పనులకు బుధవారం ఎమ్మెల్యే, నగర మేయర్ శంకుస్థాపన చేశారు. గత పది ఏళ్లలో జరగని విధంగా వరంగల్లో అభివృద్ధి జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.



## కాకతీయుల కాలం నాటి మాదన్నపేట చెరువులో జలకళ

వరంగల్ జూన్ 11 ,(ప్రభాత ఉదయం బ్యూరో): వరంగల్ జిల్లా నర్సంపేటలో కాకతీయుల కాలం నాటి మాదన్నపేట చెరువులో జలకళ ఉట్టిపడుతుంది. అలల సవ్వడి నీరు ఎగురుతూ చేపలతో ఎటు చూసినా పచ్చదనం కనువిందు చేస్తుంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పలుచోట్ల చెరువులు కుంటలు ఎండి భూమి బీటలు ఏర్పడింది . అయినప్పటికీ ఈ చెరువులో నీరు నిండి ఉండడంతో ప్రజలు ఆనందోత్సవం వ్యక్తం చేస్తున్నారు.



## 45 లక్షలతో సిసి రోడ్లు, సైడ్ డ్రైన్ పనులను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు, నగర గుండు సుధారాణి

వరంగల్ జూన్ 11, (ప్రభాత ఉదయం బ్యూరో): వరంగల్ నగరంలోని కొత్తవాడ 23 వ డివిజన్ లోని పకీర్ వాడలో బుధవారం 45 లక్షలతో సీసీ రోడ్లు, సైడ్ డ్రెయిన్స్ పనులను మాజీ ఎంఎల్సీ కొండా మురళీధర్ రావు, నగర మేయర్ గుండు సుధారాణి ప్రారంభించారు. అనేక సం రాలుగా వర్షపు నీళ్లతో ఇబ్బంది పడుతున్న కాలనీ వాసుల కోరిక మేరకు మంత్రి కొండా సురేఖ కు చిప్పవెంకటేశ్వర్లు నేత ద్వారా సాంక్షన్ తెచ్చి పనులు ప్రారంభించి నందుకు మంత్రి కి, చిప్ప వెంకటేశ్వర్లు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో 23 వ డివిజన్ అధ్యక్షులు దామెర రాజ్ కమల్, అహ్మద్, బొల్లు సతీష్, నంబి మురళి, మండల శంకర్, మామిడాల నరేష్, హైదర్, అయిత సమ్మయ్య, చేనేత నాయకులు పంతగాని శ్రీనివాస్, కొలిపాక మదనయ్య, అడిగొప్పుల సంపత్, పిట్టరాములు, ఆడెపు రవి, కూరపాటి సంపత్, ఈగ శ్రీధర్, అంకం సందీప్, వివిద డివిజన్ల కార్పోరేటర్లు మాజీ కార్పొరేటర్లు డ్వాక్రా గ్రూపు మహిళలు కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి 163ని ప్రమాద రహితంగా మార్చాలన్నదే నా ముఖ్య ఉద్దేశ్యం

### వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

### జాతీయ రహదారి పై ప్రమాదాల నివారణతో పాటు ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి: ఎంపీ



వరంగల్ జూన్ 11, (ప్రభాత ఉదయం బ్యూరో): జాతీయ రహదారి 163పై స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని నిడిగొండ, చాగల్, ఘనపూర్, చిన్నపెండ్యాల, కరుణాపురంకు మంజూరైన 5 ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ ల నిర్మాణానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి , వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, నేషనల్ హైవే అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలోపర్యటించి స్థల పరిశీలన చేశారు. అలాగే చిన్నపెండ్యాల గ్రామంలో జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూజాతీయ రహదారి 163 హైదరాబాద్ నుండి భూపాలపట్నం రోడ్డుపైన జనగామ నుండి కరుణాపురం వరకు సరైన రోడ్ సేఫ్టీ చర్యలు తీసుకోకపోవడం వలన అనేక ప్రమాదాలు జరిగాయన్నారు. జాతీయ రహదారి 163 పైన ప్రమాదాలు జరిగే స్థలాలను గుర్తించి సేఫ్టీ మేజర్స్ తీసుకోవాలని అధికారులను కోరడం జరిగిందని తెలియజేసారు. అందులో భాగంగా సెంట్రల్ లైటింగ్ గ్రామాల వద్ద ఫుటోవర్ బ్రిడ్జిలు జనగామ నుండి కరుణాపురం వరకు రోడ్డుకు ఇరువైపులా సర్వీస్ రోడ్డు పూర్తి చేయాలని కేంద్ర మంత్రి నితిన్ గట్కరి కి , నేషనల్ హైవే అధికారులను కోరడం జరిగిందన్నారు. తన విజ్ఞప్తు ల పట్ల స్పందించిన అధికారులు నెల వ్యవధిలోనే చిన్న పెండ్యాల వద్ద సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసి పనులు పూర్తి చేశారన్నారు. నిడిగొండ, చాగల్, ఘనపూర్, చిన్నపెండ్యాల, కరుణాపురం గ్రామాల వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను 5కోట్ల 29లక్షలతో మంజూరు చేసి పనులు ప్రారంభించబోతున్నామని పేర్కొన్నారు. ఆ పనులను ప్రారంభించడానికి స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి , నేషనల్ హైవే అధికారులతో కలిసి స్థల పరిశీలన చేయడం జరిగిందన్నారు. చాగల్ నుండి కరుణాపురం వరకు రోడ్డుకు ఇరువైపులా సర్వీస్ రోడ్డు వేయడానికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. సర్వీస్ రోడ్డు నిర్మాణానికి 71కోట్ల 60లక్షలతో మంజూరు వచ్చిందని త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయాని తెలిపారు. రెండవ దశలో చాగల్ నుండి జనగామ వరకు సర్వీస్ రోడ్డు ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు పంపించి అతి త్వరలో మంజూరు తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని వెల్లడించారు. జాతీయ రహదారి 163 పైన ప్రమాదాలను అరికట్టాలని ప్రజలకు మెరుగైన సేవలను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే ప్రాజెక్టు డైరెక్టర్ భాను ప్రసాద్, టెక్నికల్ ఆఫీసర్ లింగయ్య, ఆర్ అండ్ బిశ్రీధర్ రెడ్డి, డి ఈ సతీష్ కుమార్ ఇతర అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇండ్ల పథకం లక్ష్యం: ఎమ్మెల్యే జిఎంఆర్



లబ్ధిదారులకు ఇందిరమ్మ గృహాల ప్రొసీడింగ్ పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జిఎంఆర్

కొత్తకోట, జూన్ 11 ( ప్రభాత ఉదయం) పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇండ్ల పథకం లక్ష్యమని దేవరకద్ర నియోజకవర్గం శాసనసభ్యులు గవినోళ్ల మధుసూదన్ రెడ్డి అన్నారు. గురువారం మదనపురం మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద మండలంకు చెందిన వివిధ గ్రామాల ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రొసీడింగ్స్ అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ పథకం ఇండ్లను అందజేస్తుందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో మోసం చేసిందని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ఈ ఏడాది నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేసిందని, ఈ ఇండ్ల నిర్మాణాలు పూర్తయిన వెంటనే అదనంగా 1000 ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇల్లు రాలేదని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని తెలియజేశారు.మొదటి విడతలో ఇల్లు మంజూరైన వారు తక్షణమే తమ ఇండ్ల నిర్మాణాలు చేపట్టి పూర్తి చేసుకోవాలన్నారు. నిర్మాణ దశలను బట్టి సకాలంలో బిల్లులు వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు.తదనంతరం పలువురికి రైతు బీమా చెక్ లను ఎమ్మెల్యే జియంఆర్ పంపిణీ చేశారు



## ముగిసిన వార్షిక బ్రహ్మోత్సవాలు

### వైభవంగా జరిగిన శివపార్వతుల కళ్యాణం

కొత్తకోట, జూన్ 11 (ప్రభాత ఉదయం) కొత్తకోట మండలం కానాయపల్లి స్టేజి దగ్గర గల సుప్రసిద్ధమైన శైవక్షేత్రం శ్రీకోటిలింగేశ్వరదత్తదేవస్థానము పద్దెనిమిదవ వార్షిక బ్రహ్మోత్సవాలు ముగింపు సందర్భంగా గురువారం ఆదిదంపతులు శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. అర్చకులు వేదమంత్రాలతో సంకల్ప పూజలు జరిపి మాంగళ్య పూజలు చేసి కళ్యాణం జరిపించి భక్తులచే తలంబ్రాలు పోయించారు.భక్తులు అధిక సంఖ్యలో దేవాలయానికి చేరుకొని భక్తిశ్రద్ధలతో ఆదిదంపతుల కళ్యాణం తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తులకు ఆలయకమిటీ అన్నదానం చేశారు.



## కరాటే శిక్షణతో విద్యార్థులకు క్రమశిక్షణ, మేధస్సు ఆరోగ్యం

### బివీఎం చైర్మన్ శ్యాంసుందర్ రెడ్డి

### బ్లాక్ బెల్ట్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ లో ప్రతిభ చూపిన విద్యార్థులు

### బెల్ట్ సర్టిఫికెట్ లు అందజేసిన బివిఎం చైర్మన్ శ్యాంసుందర్ రెడ్డి

కొత్తకోట, జూన్ 11 (ప్రభాత ఉదయం) కొత్తకోట పట్టణంలోని భారతీ విద్యా మందిర్ హైస్కూల్ ఆవరణలో గాడ్స్ ఆన్ వారియర్స్ షోతో ఖాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో చీఫ్ ఎగ్జామినేర్ క్లబ్ ఫౌండర్ అబ్దుల్ నబీ సాధ్యంలో బ్లాక్ బెల్ట్ రీడింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సీనియర్ మాస్టర్ ఇంతియాజ్ విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఈ విద్యార్థులు వివిధ విభాగాలలో చక్కటి ప్రతిభ కనబరిచి బెల్టు సర్టిఫికెట్ సాధించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీ విద్యా మందిర్ హై స్కూల్ చైర్మన్ శ్యాంసుందర్ చేతుల మీదుగా విద్యార్థులకు బెల్టు సర్టిఫికెట్ అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కరాటే అనేది చిన్న వయసు నుంచి నేర్చుకుంటే విద్యార్థులకు క్రమశిక్షణ మేధస్సు ఆరోగ్యంగా ఉంటారని ఆ స్కూల్లో గత 25 సంవత్సరాల నుండి శిక్షణ ఇస్తున్నారని , భవిష్యత్తులో కూడా వారి సమస్త కు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. బ్లాక్ బెల్ట్ సాధించిన విద్యార్థులు గండు వైష్విక్ తేజ్, ఎస్ నందన్ లను వారు ప్రత్యేకంగా అభినందించారు .ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఫౌండర్స్ ఎగ్జామినే జి హరీష్ యాదవ్ జాఫర్ సాదిక్ ఎస్.కె బాబా అజ్మీర్ పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608